


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

సంపుటి : 08 సంచిక : 268 వైఎస్ఆర్/కడప ఆదివారం 14 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 268 YSR/KADAPA Sunday, 14 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

**తరణం శుభమస్తు**
ఆదివారం జూలై 14 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుఆషాఢ మాసం - శుక్ల పక్షం
తిథి:అష్టమి మ2.11 వరకు
వారం:ఆదివారం(భానువాసరే)నక్షత్రం:చిత్ర ఉ7.57 వరకు
యోగం:సిద్ధం పూర్తికరణం:బవ మ2.11 వరకు తదుపరి బాలువ తె3.00 వరకువర్జ్యం:రా2.04 - 3.48
దుర్ముహూర్తము:సా4.50 - .42అమృతకాలం:మ12.54 - 2.39రాహుకాలం:సా4.30 - 6.00
యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

# సొంత పార్టీ నుంచి విమర్శల వేళ..

## బైడెన్‌కు ప్రపంచ నేతల మద్దతు

వాషింగ్టన్: జులై 13 (తరణం బ్యూరో) అమెరికా అధ్యక్ష రేసు లో ఉన్న జో బైడెన్ వయసు ఎన్నికల్లో కీలకాంశంగా మారింది. ఆయన దిగిపోవాలని స్వపక్షం నేతలే డిమాండు చేస్తున్నారు.ఈనేపథ్యంలో ఆయనకు ప్రపంచస్థాయి నేతల నుంచి మద్దతు దక్కింది. మూడు రోజుల పాటు జరిగిన నాటో దేశాధినేతల సదస్సులో వారు ఆయన్ను గమనించారు. రేసు నుంచి బైడెన్ వైదొలగాలంటూ వస్తోన్న విమర్శలపై బ్రిటన్ కొత్త ప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ.. "తమ అధ్యక్షుడిగా ఎవరుండాలో అమెరికా ప్రజలు నిర్ణయించుకోవాలి. చర్చల సమయంలో ఆయన మంచి ఫామ్‌లో కనిపించారు" అని అన్నారు. "డిన్నర్‌లో భాగంగా బైడెన్‌తో సుదీర్ఘంగా మాట్లాడాను. బాధ్యతాయుతమైన అధ్యక్షుడిని చూశాను. ఆయనకు తెలిసిన విషయాలపై మంచి స్పష్టతతో ఉన్నారు. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. అలా నాక్కూడా జరిగాయి. భవిష్యత్తులోనూ అలా జరగొచ్చు" అని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్ అభిప్రాయపడ్డారు. జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్ స్కాల్జ్ కూడా ఇదే తరహాలో స్పందించారు. "మీరు ఒక వ్యక్తిని తదేకంగా గమనిస్తే.. ఆ పొరపాట్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి" అని వ్యాఖ్యానించిన ఆయన అవేం పెద్ద విషయాలు కాదన్నారు.ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన టీవీ చర్చలో తడబడిన బైడెన్.. వాషింగ్టన్‌లో జరిగిన నాటో శిఖరాగ్ర సదస్సు సందర్భంగా కూడా తన పొరపాట్లను కొనసాగించారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అనబోయి ట్రంప్ అన్నారు. అలాగే




ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని పుతిన్ అంటూ పరిచయం చేశారు. 81 ఏళ్ల వయసులో బైడెన్ మానసిక సామర్థ్యం సన్నగిల్లుతోందని విమర్శలు వస్తోన్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. తాను రేసు నుంచి వైదొలగనని, ట్రంప్ ప్రమాదకర ముప్పు అని తాజా ఎన్నికల ర్యాలీలో అమెరికన్ పౌరులను బైడెన్ హెచ్చరించారు.

# గవర్నర్ కుమారుడు నాపై దాడి చేశాడు:

## రాజ్‌భవన్ ఉద్యోగి



భువనేశ్వర్: జులై 13. (తరణం బ్యూరో) గవర్నర్ కుమారుడు తనపై దాడి చేశాడని రాజభవన్‌లోని ఓ ఉద్యోగి ఫిర్యాదు చేసిన ఘటన ఒడిశాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఒడిశా, పూరీలోని రాజ్‌భవన్ ఉద్యోగి తనపై గవర్నర్ రఘుబర్ దాస్ కుమారుడు, అతడి స్నేహితులు దాడి చేశారని ఆరోపించారు. అయితే ఈ ఘటనపై రాజ్‌భవన్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు.తాను రాజ్‌భవన్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్)గా విధులు నిర్వర్తిస్తున్నట్లుగా బాధితుడు బైకుంఠ ప్రధాన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జులై 7, 8 తేదీల్లో రాజ్‌భవన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ఏర్పాట్లు చేస్తుండగా ఓ వంట మనిషి తన వద్దకువచ్చి గవర్నర్ కుమారుడు లలిత్‌కుమార్ పిలుస్తున్నట్లుగా తెలిపాడన్నారు. దీంతో తాను లలిత్‌కుమార్ గదికి వెళ్లానన్నారు. గదిలో ఐదుగురు స్నేహితులతో ఉన్న ఆయన తనను దుర్భాషలాడుతూ, తీవ్రంగా కొట్టాడని పేర్కొన్నారు. వారంతా కలిసి తనను రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజాము 4.30 వరకు కొడుతూనే ఉన్నారని ఫిర్యాదు చేశారు. వారి నుంచి తప్పించుకొని మరో గదిలోకి వెళ్తే లలిత్‌కుమార్ భద్రతా అధికారులు తనని బలవంతంగా వెనక్కి తీసుకువచ్చారని వివరించారు. నిన్ను హత్య చేసినా ఎవరూ రక్షించేవారు లేరంటూ లలిత్ కుమార్ బెదిరించాడని బాధితుడు ఆరోపించాడు. బైకుంఠ ప్రధాన్ భార్య సయోజ్ ప్రధాన్ మాట్లాడుతూ తన భర్తపై దాడికి పాల్పడిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని పోలీసులు పేర్కొన్నారు.

# మీ కుమారుణ్ని చదివించే బాధ్యత నాది..

## సివేరి సోమ సతీమణికి చంద్రబాబు హామీ

**కాన్వాయ్ ఆపి సివేరి సోమ సతీమణి ఇచ్ఛావతి నుంచి వినతిపత్రం స్వీకరించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి: జులై 13. (తరణం బ్యూరో)మాజీ ఎమ్మెల్యే, దివంగత తెదేపా నేత సివేరి సోమ సతీమణి ఇచ్ఛావతి..తన కుమారుడితో కలిసి కరకట్టపై వేచి ఉండడాన్ని గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు తన వాహనశ్రేణిని ఆపారు. కారు దిగి వారిని దగ్గరకు పిలిచి మాట్లాడారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. పార్టీ తరఫున అన్ని విధాలుగా ఉండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని హామీనిచ్చారు. ఉండవల్లి నివాసం నుంచి శుక్రవారం రాష్ట్ర సచివాలయానికి పయనమైన ఆయన.. రహదారి వెంట వేచి ఉన్న ప్రజల్లో ఆమెను గుర్తుపట్టారు. వెంటనే తన వాహనశ్రేణిని ఆపించి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా తన కుమారుడి చదువు విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా.. ఇక నుంచి ఆ బాధ్యత తాను తీసుకుంటానని, ఉన్నత చదువులకు సహకరిస్తానని హామీనిచ్చారు. 'లోకేశ్‌ను కలవడానికి వచ్చా. కానీ ఆయన అందుబాటులో లేకపోవడంతో చంద్రబాబును కలవాలని ఇక్కడ వేచి ఉన్నా. గతంలో మా కుటుంబాన్ని ఆదుకుంటానని, నా కుమారుణ్ని ఉన్నత చదువులు చదివిస్తానని చంద్రబాబు హామీనిచ్చారు. అందుకే ఇక్కడికి వచ్చా. నన్ను చూసి ఆదరించినందుకు ధన్యవాదాలు' అని ఇచ్ఛావతి పేర్కొన్నారు. 2018లో అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడలో మావోయిస్టుల దాడిలో సివేరి సోమ మృతి చెందారు. వివిధ సమస్యలతో వచ్చిన వారినుంచీ చంద్రబాబు వినతులు స్వీకరించి పరిష్కరిస్తానని



హామీనిచ్చారు. జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా చర్యలు లేవు..వైకాపా ప్రభుత్వంలో తాను పూర్తిగా నష్టపోయానని, ఆ పార్టీ గూండాల నుంచి తనను కాపాడాలని అరకులోయ సర్పంచి శ్రీనివాస్ వాపోయారు. 'వైకాపా వాళ్లు నా ఇంటిపై దాడి చేశారు. ఇంట్లోని వస్తువుల్ని కాల్చి బూడిద చేశారు. గతంలో దీనిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా చర్యలు లేవు. చంద్రబాబును కలిసి న్యాయం చేయాలని కోరా' అని శ్రీనివాస్ కోరారు. వివాదంలో ఉన్న తన భూసమస్యను పరిష్కరించాలని శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం తెప్పలవలస గ్రామానికి చెందిన బాధితుడు పేర్కొన్నారు. స్థానిక వీఆర్వో లంచం తీసుకొని తప్పుడు ధ్రువీకరణ పత్రం ఇచ్చారని వాపోయారు.

# 13 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల ఫలితాలు:

## 11 చోట్ల ఇండియా కూటమిదే హవా



ఇంటర్నెట్ డెస్క్: జులై 13. (తరణం బ్యూరో)దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల తర్వాత అధికార ఎన్డీయే విపక్ష ఇండియా కూటమి ఎదుర్కొన్న తొలి పరీక్ష ఇదే కావడంతో వీటిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలవగా.. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. 11 చోట్ల ఇండియా కూటమి అభ్యర్థుల హవా కొనసాగుతోంది. మిగతా రెండుచోట్ల ఎన్డీయే అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో సీఎం సతీమణి విజయం సాధించారు.పశ్చిమ బెంగాల్‌లోని 4, హిమాచల్ ప్రదేశ్‌లోని మూడు, ఉత్తరాఖండ్‌లోని రెండు, పంజాబ్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్‌లోని ఒక్కో స్థానానికి జులై 10న ఉప ఎన్నిక పోలింగ్ జరిగింది. ఇందులో నాలుగు రాష్ట్రాల్లో ఇండియా కూటమి (%×చీణ×ూ ూశ్రీశ్రీఱaఅఛవ%) అధికారంలో ఉండగా.. మరో మూడుచోట్ల ఎన్డీయే ప్రభుత్వం ఉంది.ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం..పంజాబ్‌లోని జలంధర్ స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి మోహిందర్ భగత్ విజయం సాధించారు. తన సమీప భాజపా అభ్యర్థి షీతల్‌పై 37వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.పశ్చిమబెంగాల్‌లోని మానిక్‌తలా, బాగ్దా, రాణాఘాట్ దక్షిణ్, రాయ్‌గంజ్.. మొత్తం నాలుగు స్థానంలో మూడు చోట్ల టీఎంసీ అభ్యర్థులు గెలుపొందగా.. మరో చోట తృణమూల్ అభ్యర్థి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.హిమాచల్ ప్రదేశ్‌లోని దేహ్రాలో రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సతీమణి, కాంగ్రెస్ అభ్యర్థి కమలేశ్ ఠాకుర్ విజయం సాధించారు. తన సమీప భాజపా అభ్యర్థిపై 9వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నాలాగఢ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో కొనసాగుతుండగా.. హమీర్‌పుర్‌లో భాజపా నేత ఆశీష్ శర్మ విజయం సాధించారు.ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, మంగళౌర్.. రెండు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.మధ్యప్రదేశ్‌లోని అమర్‌వాడా స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ధీరన్ షా ముందంజలో ఉన్నారు.బిహార్‌లోని రూపౌలి స్థానంలో జేడీయూ అభ్యర్థి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.తమిళనాడులోని విక్రావండిలో డీఎంకే నేత అన్నియుర్ శివ ముందంజలో ఉన్నారు.

# మంచి చేయాలనుకునే వారికి ఇక స్పీడ్ బ్రేకర్లు ఉండవు:

## సీఎం చంద్రబాబు

అమరావతి. జులై 13 (తరణం బ్యూరో): మంచి చేయాలనుకునేవారికి ఇక స్పీడ్ బ్రేకర్లు ఉండవని సీఎం చంద్రబాబు తెలిపారు. గుంటూరు జిల్లా కొలనుకొండలోని హరేకృష్ణ గోకుల క్షేత్రంలో నిర్వహించిన అనంతశేష స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.వేంకటేశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడ అనంతశేష స్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "మంచి చేసే వారందరికీ ఆంధ్రప్రదేశ్ చిరునామాగా ఉంటుంది. మంచి చేసే వారంతా ఏపీలో ఇక ముందుకు రావాలి. అక్షయపాత్ర స్ఫూర్తితో అతి త్వరలో అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తాం. హరేకృష్ణ సంస్థ దైవసేవతో పాటు మానవ సేవను సమానంగా చేస్తోంది. ఆధ్యాత్మికత ద్వారా వచ్చే మానసిక ఆనందం లేకపోతే ముందుకెళ్లలేం. దైవత్వాన్ని అందరిలో పెంపొందించేలా అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధుపండిత్ కృషి చేస్తున్నారు. 50 మంది ఐఐటీ పట్టభద్రులు సేవా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే ఆధ్యాత్మిక సేవలనూ కొనసాగించాలి. వేంకటేశ్వరస్వామి దయతోనే బాంబు పేలుళ్ల నుంచి బయటపడ్డా. ప్రపంచానికి సేవలందించే అవకాశం కోసమే నాకు తిరిగి ప్రాణభిక్ష పెట్టారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే అందరి నినాదం కావాలి. అక్షయపాత్ర ద్వారా ప్రతిరోజు 22 లక్షల మందికి భోజనం పెడుతున్నారు. అన్న క్యాంటీన్లను చిన్న ఫిర్యాదు లేకుండా అక్షయపాత్ర నిర్వహించింది" అని చంద్రబాబు తెలిపారు. హరేకృష్ణ



సంస్థకు రూ.3 కోట్లు విరాళంహరేకృష్ణ సంస్థకు అన్నదానానికి దాతలు రూ.3 కోట్లు విరాళం ప్రకటించారు. పారిశ్రామికవేత్త పెనుమత్స శ్రీనివాస్‌రాజు రూ.కోటి విరాళం అందజేశారు. పూర్ టు రిచ్ స్ఫూర్తితో వంద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు చెప్పారు. హరేకృష్ణ సంస్థకు సక్కు గ్రూపు రూ.కోటి విరాళం, యలమంచిలి కృష్ణమోహన్ గ్రూపు రూ.కోటి విరాళం అందించాయి. శ్రీనివాస్‌రాజు, కృష్ణమోహన్, సక్కు గ్రూప్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక భూముల ధరలు పెరిగాయని తెలిపారు.

# సీఎం రమేష్ ను సత్కరించిన కుప్పాల వెంకటసుబ్బయ్య



సిద్ధవటం జూలై 13 ( పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి ) : అనకాపల్లి బిజెపి ఎంపిగా ఘన విజయం సాధించి శుక్రవారం కడప జిల్లాకు చేరుకున్న సందర్భంగా కడవ విమానాశ్రయంలో సిద్ధవటం మండలం పాలకొండ్రాయుని పల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కన్వీనర్, ఉమ్మడి కడప జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ వైసిపి పార్టీ ప్రభుత్వంలో ఎంపీ సీఎం రమేష్ కు ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు. కేంద్రంలో ఎన్డీఏ తరపున మన రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని గ్రామాల అభివృద్ధి కోసం సమీక్ష కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. పల్లె ప్రాంతాల్లో మౌలిక వసతులు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్,కట్టా నారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పై వర్షపు నీటి నిల్వ తో ప్రజలకు ఇబ్బంది లేకుండా చుడండి.

### అధికారులకు ఎమ్మెల్యే అదేశం.




మదనపల్లి జులై 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం ఆర్టీసి బస్టాండ్ అటో స్టాండ్ వద్ద రోడ్డు పై వర్షపు నీటి నిల్వ తో ప్రజలకు, వాహన వినియోగ దారులకి ఇబ్బంది లేకుండా చుడండని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్ వెనుకల ఆటో స్టాండ్ దగ్గర వర్షపునీరు రోడ్డు పైన నిల్వడం పై ఎదురౌతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజలు, ఆటో యూనియన్ నాయకులు తీసుకు రావడం జరిగింది. దీనిపై క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక పరిస్థితులను ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వర్షపు నీరు రోడ్డు పైన నిల్వకుండా వెళ్ళి పోయేలా కాలువ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతే కాకుండా స్థానిక ప్రజలకు, వాహన వినియోగ దారులకు, ఆటో కార్మికులకి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, ప్రజలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నంది అవార్డు అందుకున్న అబ్దుల్ సుహాన్



ఒంటిమిట్ట జూలై 13 తరణం విలేఖరి ఆయుర్వేద వైద్యంలో 90 శాతం పేదలకు ఉచితంగా 100 రకాల వ్యాధులను నయం చేయగల మందులను పంపిణీ చేయడంలోనూ, పేదలకు, నిస్సహాయులకు సహాయ సహకారాలు అందించడంలోనూ ఒంటిమిట్ట మండలానికి చెందిన ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుహాన్ నంది అవార్డును, పురస్కార్ అవార్డులను అందుకున్నారు. హైదరాబాదుకు చెందిన మన కళాక్షేత్రం ఫౌండేషన్ వారు జులై రెండవ తేదీన ఇస్లాం రాష్ట్ర అధినేత అబ్దుల్ సుహాన్ కు ఆయుర్వేద వైద్యానికి సంబంధించి నంది అవార్డును అందించారు. వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈయనకు పురస్కార్ అవార్డులను ప్రధానం చేశారు. ఈయన మాట్లాడుతూ అవార్డులు కొలమానం కాదని దైవ అనుగ్రహతో, మంచి మనస్తత్వంతో తమకు ఉన్న ధనంలో ఎంతో కొంత ఇతరులకు సేవ చేయాలన్నదే తన దృఢ సంకల్పమని అన్నారు. ఇది దైవ అనుగ్రహ మాత్రమేనని అన్నారు. ఇది దేవుడు ఇచ్చిన అనుగ్రహంగా నేను భావిస్తున్నానని వారు తెలిపారు.

# విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలి

### యల్లటూరు శ్రీనివాసరాజు




రాజంపేట.జూలై. 13 (తరణం ప్రతినిధి)ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం టి.అగ్రహారం జనసేన పార్టీ నాయకులు కొండేటి రవికుమార్ ఆధ్వర్యంలో సరస్వతీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పేద విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు తన చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేసి, తదుపరి మధ్యాహ్నం భోజనం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థి విద్యార్థులకు భోజనం గుర్తించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలన్నారు. ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చల్లా సుధాకర్, కుమార్, రమేష్, నరసింహ, శివ, అన్నమయ్య వెంకటయ్య,మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, రామ శ్రీనివాస్ ,సలీం ,కాజా ,మున్నా ,గాజుల కులాయప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇతరుల లోపాలను ఎత్తిచూపకు,నీ లోపాలు సరిదిద్దుకో

### - నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుహాన్



ఒంటిమిట్ట జూలై 13 తరణం విలేఖరి ఇతరుల లోపాలను ఎత్తి చూపే బదులు మొదటిగా నీలోని లోపాలను సరిదిద్దుకోవాలని నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుహాన్ అన్నారు. ఆయన శనివారం ఒంటిమిట్ట మండలం మలకాటుపల్లి క్రాస్ వద్ద ఉన్న నూరుల్లా ఇస్లాం ట్రస్టులో పేదలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం అనే తారతమ్యం లేకుండా నిరుపేదలుగా ఉన్న ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ ఉందామని అన్నారు. ధర్మ ప్రచారము, దానధర్మ కార్యక్రమాలు ఎవరైతే మనస్ఫూర్తిగా నిర్వహిస్తారో అలాంటి వారికి దైవము నాలుగు అనుగ్రహాలను కల్పిస్తుందని అన్నారు. మొదటిగా వారికి సుదీర్ఘ జీవితాన్ని కల్పిస్తారని , తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధిని కల్పిస్తారని, సంతానంలో అభివృద్ధిని కలిగించడం, ధనంలో కూడా అభివృద్ధిని ప్రసాదించడం జరుగుతుందని అన్నారు. మత గురువు రహమతుల్లా చెప్తూ ఎవరైతే ధనం వైపు ఆశిస్తారో వారు ఇతరుల దృష్టిలో చిన్నచూపు అవుతారని అన్నారు. దైవ ప్రార్థన అనుగ్రహములతో వారికి కావలసిన ధనాన్ని వారే ప్రసాదిస్తారని అన్నారు. ఇతరులలో ఉండే లోపాలను ఎత్తి చూపే బదులు మొదటిగా నీలోని లోపాలను సరిదిద్దుకోవాలని అన్నారు. ఇతరులలో మంచిని స్వీకరించాలని, మూర ంగా వ్యవహరించకూడదని అన్నారు.

# విద్యార్థులకు రెండవ శనివారం కూడా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలలు

### -విద్యార్థుల స్వేచ్ఛను హరిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను మూసివేయించిన పి డి ఎస్ యు, పి ఎస్ యు, ఎ ఐఎస్ బి.




కడప, చిన్న చౌక్, జులై- 14-(తరణం విలేఖరి)-కడప జిల్లాకేంద్రంలో పాఠశాలవిద్య మరియు ఇంటర్ బోర్డ్ ఆదేశాలను ధిక్కరించి రెండవ శనివారంకూడా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలను పిడియస్ యు,పిఎస్ యు, ఎఐఎస్బి మూసివేయించడం జరిగింది. ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, పిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరాయుడు, ఎఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.జయవర్ధన్ లు మాట్లాడుతూ.. రాష్ట్ర ఇంటర్ బోర్డును ధిక్కరించి మరియు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలను ఉల్లంఘించి రెండవ శనివారంకూడా విద్యార్థులకు సెలవులు మంజూరు చేయకుండా ఉపాధ్యాయులచేత ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని ఇలా చేయడం విద్యార్థుల స్వేచ్ఛను హరింప చేస్తున్నట్లు అవుతుందన్నారు.కడప జిల్లాలోనే కాకుండా ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందల, బద్వేల్ ప్రాంతాల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఒక న్యాయయు, కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు మరో న్యాయమా అని విద్యాశాఖ అధికారులను వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు నగర నాయకులు మనోజ్, కిరణ్,రమణ పిఎస్ యు నగర నాయకులు సుబ్రహ్మణ్యం,నరేష్,అంజి ఎఐఎస్బి నగరనాయకులు శ్రీనివాసరాజు, ప్రసాద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ళు గా ఉన్న సమస్యను పరిష్కారం..

### ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

### టిడిపి మండల అధ్యక్షుడు కట్టా మోహన్ కృష్ణ







నెల్లూరు జూలై 13(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని గిద్దలూరు ప్రాంతంలో ఎన్నో ఏళ్ళుగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించనుంది.. ఎన్నికల సమయంలో గ్రామస్థుల కోరిక మేరకు...వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ ఇచ్చిన హామీ మేరకు రహదారి పనులు ఊపందుకున్నాయి.. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..సైదాపురం మండలంలోని గిద్దలూరు ప్రాంతంలో ఎన్నో ఏళ్ళనుండి కొన్ని భూములు ఆక్రమణలో ఉన్నాయి.. గ్రామానికి చెందిన పలువురు ఆక్రమించుకోవడంతో గిద్దలూరు, ఆదూరుపల్లి గ్రామాల మధ్య రాకపోకలు ఇబ్బందిగా ఉండేది. పొలాల గుండా రాకపోకలు సాగించేందుకు వీలు లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు చుట్టూ తిరిగి రాకపోకలు సాదించడం కష్టసాధ్యంగా ఉ ఒడేది..ఈ క్రమంలో భాగంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రచారానికి వెళ్ళిన కురుగొండ్ల రామక్రిష్ణకు స్థానికులు ఈ సమస్యను విన్నవించారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు గిద్దలూరు ప్రాంతంలో రహదారి పనులు జరుగుతున్నాయి.టిడిపి మండల అధ్యకుడు మోహన్ క్రిష్ణ, నాయకులు కలిసి పనులు పర్యవేక్షిస్తున్నారు.రహదారి నిర్మాణం జరిగితే రెండు గ్రామాల ప్రజలకు ఎంతో వీలుగా ఉంటుంది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ క్రిష్ణ తదితరులు మాట్లాడుతూ..ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ నెరవేరుస్తున్నారని తెలిపారు. రోడ్డు నిర్మిస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు నాయుడు, వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

14.07_Thur-Tharanam 1-8.qxd 7/13/2024 8:19 PM Page 3



# పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలి

### జనసేన నేత అతికారి కృష్ణ

సిద్దవటం జూలై 13(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండలంలోని మట్టిరాజులు కోట, ఒంటిమిట్టలోని కోదండరామాలయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ను సిద్దవటంకు చెందిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు అతికారి కృష్ణ వినతిపత్రం అందజేశామనని అతికారి కృష్ణ తెలిపారు. సచివాలయంలో శుక్రవారం మంత్రిని కలిసి సిద్దవటం కోట లోని కందకాల్లో, ఒంటిమిట్ట చెరువులో బోటింగ్ పద్ధతి అమలుచేస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయన్నారు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిపక్ష హోదాలో సిద్దవటం గ్రామంలో కౌలు రైతులకు ఆర్థిక సహాయం మంజూరు చేసేటప్పుడు సిద్దవటం పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని ఆమెని అమలు చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలియజేశారు సిద్దవటం పురాతన కోట ఒంటిమిట్ట చెరువు, తదితర పర్యాటక రంగాలను టూరిస్టులకు అందుబాటులో తెచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలియజేశారు పురాతనమైన సిద్దవటం మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిపక్ష హోదాలో సిద్దవటం గ్రామంలో పర్యటించి కౌలు రైతులకు ఆర్థిక సహాయం మంజూరు చేసిన సమయంలో ఆయన మాట్లాడుతూ సిద్దవటం పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని ఆమేరకు అమలు చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలియజేశారు



సిద్దవటం పురాతన కోట ఒంటిమిట్ట చెరువు, తదితర పర్యాటక రంగాలను టూరిస్టులకు అందుబాటులో తెచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలియజేశారు.

# వృద్ధ బధిరుడు యం. నారాయణ రెడ్డి కి ఉచితంగా వినికిడి పరికరాలు వితరణ.



మదనపల్లి జులై 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం, కోళ్ళబైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు సంస్థ ఆవరణంలో వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి వృద్ధ బధిరుడైన యం. నారాయణ రెడ్డి కి ఉచితంగా వినికిడి పరికరాల ను అంద జేయడం జరిగింది. శనివారం తంబళ్ళ పల్లి నియోజకవర్గం తెలుగు దేశం ఇంచార్జి అయిన జయ చంద్ర రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా, కురబలకోట మండలం, కనసానవారిపల్లి లో నివాసం ఉంటూ, వ్యవసాయ కుటుంబీకు డైన వృద్ధ బధిరుడైన యం. నారాయణ రెడ్డి ( 78 ) కి వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి వినికిడి పరికరాలు ను ఉచితంగా అందజేయడం జరిగింది. యం. నారాయణ రెడ్డి కి వినికిడి పరికరాలు పెట్టుకోవడంతో తన కి బాగా వినబడు తుండడంతో ఉదయ్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ, సంతోషాన్ని వ్యక్తం పరిచారు.

# గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తాం.

### సురబీ కాలనీలో మురికి నీటి సిమెంట్ కాలువ నిర్మాణానికి భూమి పూజ.

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా.

మదనపల్లి జులై 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె రూరల్ మండలంలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే షాజహాన్ భాష అన్నారు. శనివారం బెంగుళూరు రోడ్డు సురభి కాలనీ నందు ప్రజల సౌకర్యార్థం మురుగు నీటి సిమెంట్ కాలువ నిర్మాణానికి భూమి పూజ చేశారు. జేసిబి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 2.50 లక్షల అంచనా వ్యయం తో చేపట్టిన కాలువ నిర్మాణ పని భూమి పూజ కి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరు కాగా సాధారంగా ఆహ్వానిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. 75 మీటర్లు పొడవున నిర్మాణం చేయనున్న కాలువ పనికి సంప్రదాయ బద్దంగా భూమి పూజ చేసి, పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునిసిపాలిటికి సరిహద్దుల్లో వున్న సురబీ కాలనీ లో కాలువ నిర్మాణం చేయడం వలన ప్రజల కి మరింత సౌకర్యం గా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తామని చెప్పారు. అనంతరం మధుసూదన్ రెడ్డి ని, రైస్ మిల్ శశి కుమార్ లను ఎమ్మెల్యే దుశ్యాలువ, పూల మాల తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో నాయకులు జంగాల వెంకటరమణ, జగన్ మోహన్, జీవి



నాయుడు, జంగాల శ్రీనివాసులు, శ్రీనివాసులు నాయక్,టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పై పర్యటించడం అభినందనీయం.



కమలాపురం, జులై 13(తరణం విలేకరి)కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని డ్రైనేజీల పెండింగ్ పనులను వేవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అధికారులను ఆదేశించడంతో తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా హర్షం వ్యక్తం చేశారు ఈరోజు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమలాపురం నగర పంచాయతీ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా ఎమ్మెల్యే అధికారులతో కార్యచరణ రూపొందించారని ఖాదర్ బాషా అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా బీసీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్, కాపు నాయకులు దాది రామయ్య, పల్లె రామ సుబ్బారెడ్డి, శేషారెడ్డి, ఎల్లారెడ్డి, రమణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రం విడుదలను విరమించుకోవాలి.

### ఎస్టియు రాష్ట్ర నాయకులు ఆర్ వి రమణ.



మదనపల్లి జులై 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానని చెప్పిన పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జీవోను విడుదల చేయలేదని, అయితే ఇప్పుడు బ్యాక్ డేట్ తో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని ఎస్ టి యు రాష్ట్ర నాయకులు ఆర్ వి రమణ ఒక ప్రకటనలో ఖండించారు. దీనిపై అయన స్పందిస్తూ 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగు లందరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం అధికారులు, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసపుచ్చ టమేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజ పత్రాన్ని రద్దు చేయాలని, తక్షణం పాత పెన్షన్ ని పునరుద్ధ రించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా ఆపాయింట్ అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్ధ రించడానికి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆలయ అభివృద్ధికి సేవలు అందించండి .

### పుత్తా అగస్త్యేశ్వర ఆలయ నూతన కమిటీ ఎన్నిక



కమలాపురం, జులై 13(తరణం విలేఖరి)కమలాపురం మండలం పెద్ద చెప్పలి గ్రామంలో సుదీర్ఘకాలంగా వెలసి ఉన్న అగస్త్యేశ్వర ఆలయ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు. ఆలయ అధ్యక్షునిగా ఆకుల నరేంద్ర ఎన్నిక అయ్యారు. నూతన కమిటీ సభ్యులు గా మరో ఎనిమిది మందిని నియమితులయ్యారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ పురాతనమైన శివాలయా అభివృద్ధికి అన్ని విధాల నూతన కమిటీ తోడ్పాటు అందించాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ భవిష్యత్ కార్యాచరణను వివరించారు ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆలయానికి ఓ ప్రత్యేక స్థానం తీసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. నూతనంగా ఎన్నికైన కమిటీ చేత ఆలయ ఈవో జగన్ మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ఇంద్రజాల ప్రదర్శనకు ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు

### కరస్పాండెంట్ నందకిషోర్



రాజంపేట. జూలై. 13 (తరణం ప్రతినిధి)రాజంపేటకు చెందిన ప్రముఖ ఇంద్రజాల ప్రదర్శకులు జాదూరత్న అవార్డు గ్రహీత ఆద్వర్యంలో గుంటూరు లో నేడు 14 వ తేదీ ఆదివారం ఇంద్రజాల మహోత్సవం అమరావతి ఫెస్టివల్ లో ఇంద్రజాల ప్రదర్శనలో పాల్గొనేందుకు రాజంపేట ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు 11 మంది పాల్గొంటున్నారని స్కూల్ కరస్పాండెంట్ నంద కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ విభాగంలో తమ విద్యార్థులకు యు. పి. రాయుడు దాదాపు 50 అంశాలను విద్యార్థులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం హర్షనీయమని, స్కూల్ తరపున రాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. ఫ్యూచర్ మైండ్ పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మాకు అన్ని విధాల సహకరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు సైన్స్ పై అవగాహనతో కూడిన టెక్నిక్ నేర్పించాలని ఇంద్రజాల ప్రదర్శనలో రాబోవు రోజుల్లో ఫ్యూచర్ మైండ్ పాఠశాల విద్యార్థులు మరింతమంది తయారు కావాలనే లక్ష్యంతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఇటువంటి కళలను ప్రోత్సహిస్తున్న ఫ్యూచర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్, స్కూల్ యాజమాన్యం వారికి, సహకరిస్తున్న తల్లిదండ్రులకు యు. పి.రాయుడు ధన్యవాదాలు తెలిపారు.

# వెటర్నరీ ఏ హెచ్ ఏ లకు వీక్లీ టెస్ట్

## వెటర్నరీ వైద్యాదికారి డాక్టర్ శివ శంకర్



సిద్ధవటం జూలై 13(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి మండల కేంద్రమైన సిద్దవటం పశు వైద్యశాలలో శనివారం వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో సిద్ధవటం, అట్లూరు పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ఏహెచ్ఏలకు వారి నైపుణ్యత పెంపొందించడానికి వీక్లీ టెస్ట్ నిర్వహించామని పెద్దపల్లి పశువైద్యశాల డాక్టర్ శివశంకర్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లూరు సిద్దవటం మండలాల్లో పశు వైద్యశాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏ హెచ్ ఏ ఉద్యోగులకు వీక్లీ ఎగ్జామ్ నిర్వహించామని వారిలో ఉన్న నైపుణ్యత పెంచడానికి తద్వారా పల్లె ప్రాంతాల్లో పాడి పశువుల రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా నైపుణ్యత పెంచడానికి ఎంతో ఉపయోగకరంగా ఉ ంటుందని డాక్టర్ శివ శంకర్ తెలియజేశారు పల్లె ప్రాంతాల్లో ఉన్న పాడి పశువుల రైతుల పట్ల ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు

# టిడిపి ఇన్చార్జి బాలసుబ్రమణ్యం తో పుత్త బాబు భేటీ



సిద్ధవటం జూలై 13 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బాలసుబ్రమణ్యం ఒంటిమిట్ట మండల పర్యటనలో భాగంగా ఉప్పరపల్లి తెలుగుదేశం పార్టీ నేత పుత్తా బాబు నియోజకవర్గ ఇంచార్జ్ దృష్టికి పలు సమస్యలు తీసుకొని వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలని ఎన్నికల వాగ్దానం లో ఇచ్చిన హామీలు అమలు చేసి గ్రామ సమస్యలపై దృష్టి సాధించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుగుదేశంపార్టీ నేత బాబు అన్నారు ఎన్నికల వాగ్దానంలో ప్రజలకు గ్రామ సమస్యలపై ఎన్నో హామీలు ఇచ్చామని సమస్యల పరిష్కారం దిశగా చూపాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు గత వైయస్సార్ పార్టీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వారి ఆగడాలకు ఎంతో ఇబ్బంది పడ్డామని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు

# పర్యావరణ హితం కోసం పేపర్ బ్యాగ్స్ వాడుదాం.

## హెచ్.ఎం.సావిత్రి




మదనపల్లి జులై 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వాల్మీకిపురం పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 35వ ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి. చిత్తూరు వారి ఆధ్వర్యంలో ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. సావిత్రి మాట్లాడుతూ పర్యా వరణానికి హానిచేసే ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లను వాడకుండా పేపర్ బ్యాగ్ లను మాత్రమే వాడాలని అన్నారు. వాడిన పేపర్ బ్యాగ్ లను తిరిగి పునఃచక్రియం చేయటం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని సూచించారు. అలాగే కాటన్ బ్యాగ్స్, జూట్ బ్యాగ్స్ వాడటం అలవాటు చేసుకోవాలని, మార్కెట్ కు వెళ్లే ముందు తప్పక క్యారీ బ్యాగ్ తీసుకొని వెళ్ళటం వల్ల పర్యావరణాన్ని రక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కేర్ టేక్ ఆఫీసర్ రవీంద్రరెడ్డి, ఉపాధ్యాయులు, ఎన్.సి.సి. క్యాడట్స్ పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

## జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట/ నందలూరు.జూలై. 13 (తరణం ప్రతినిది ) ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు కోరారు. శుక్రవారం నందలూరు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుత కూటమి కాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను స్వయంగా అధికారులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మైనారిటీ నాయకులు సయ్యద్ అమీర్, ఆకుల చలపతి, వార్డు సభ్యుడు పులి నరసింహ,



గురువుగారి వాసు, కొరముట్ల హరి, తిప్పాయపల్లి ప్రశాంత్, సిద్దారపు రవి, వర్ల కార్తీక్, బోనాసి వంశీ, పోలిపోగు శ్రీకాంత్, రేగిమడుగు హరి తదితరులు పాల్గొన్నారు.

# సుగవాసి ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన. యల్లటూరు శ్రీనివాస రాజు



అన్నమయ్య జూలై 13( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రంరాయచోటి లో తెలుగుదేశం పార్టీ నాయకులు సుగివాసి ప్రసాద్ బాబును వారి కార్యాలములో మర్యాదపూర్వకంగా జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు కలిశారు. ఈ సందర్భంగా రాజకీయాల పరిస్థితిపై ఇరువురు నేతలు చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, చింతల రామకృష్ణ, నారదాసు రామచంద్ర, మౌళ, పత్తి నారాయణ,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనపగుట్ట కి రాకపోకలకు వీలుగా సర్వీస్ రోడ్డు వేయండి.

## ఎమ్మెల్యే షాజహాన్ బాషా.



మదనపల్లి జులై 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం అన్నమయ్య సర్కిల్ బై పాస్ దగ్గర నుండి అనపగుట్ట కి ప్రజలు రాక పోకలు సాగించడానికి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా సంబదించిన అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక అనప గుట్ట ప్రజలు ఎమ్మెల్యే ని కలసి తాము రాక పోకలను సాగించ డానికి వీలుగా రోడ్డు ను పునరుద్ద రించాలని కోరడం జరిగింది. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నేరుగా సమస్య నెలకొన్న ప్రాంతానికి చేరుకొని స్థానిక ప్రజల తో సమస్యలను అడిగి తెలుసు కొన్నారు. నాలుగు లేన్ల జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్న దృశ్యా అనప గుట్ట కు వెళ్ళే మార్గం సమస్యత్మకంగా మారింది. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ప్రజలకు ఇబ్బంది లేకుండా తిరిగి యదా విధిగా రాక పోకలను కొనసాగించ డానికి సర్వీస్ రోడ్డు ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు డాన్స్ రెడ్డెన్న, స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# సూర్య ఫ్యాన్సీ లో అగ్ని ప్రమాదం

## సూర్య ఫ్యాన్స్ దుకాణం లో లక్షల్లో నష్టం





నెల్లూరు జూలై 13(తరణం బ్యూరో )గూడూరు పట్టణంలోని కుమ్మరవీదిలో ఎన్నో ఏళ్ళుగా ఉన్న సూర్య ఫ్యాన్సీ దుకాణంలో శనివారం వేకువ జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడడంతో పరిసర ప్రాంతాల వారు ఆందోళనకు గురయ్యారు. పోలీసులు, అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటనా స్థలికి సకాలంలో చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు ఎంతగానో ప్రయత్నించారు. మంటలను అదుపులోకి రాలేదు. అగ్ని మాపక యంత్రంలో నీరు అయిపోయింది. దీంతో మంటలు మరింత వ్యాపించి మూడు అంతస్థుల్లో ఉన్న వస్తువులు కాలిపోయాయి. దట్టమైన పొగ చుట్టుముట్టింది. దుకాణంలో ఉన్న విలువైన వస్తువులు అన్నీ కాలిపోయాయి. లక్షల్లో నష్టం వాటిల్లింటుందని అంచనా వేస్తున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం.

## టిడిపి పోలిటీ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి , ఎమ్మెల్యే మాధవి రెడ్డి.



కమలాపురం, 13(తరణం విలేఖరి)ప్రజా సమస్యల పరిష్కారానికి నిరం తరం కృషి చేస్తా మని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధ విరెడ్డిలు పేర్కొ న్నారు. ఈరోజు నగ రంలోని ద్వారకా నగర్ లో ఎమ్మెల్యే నివా సరంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ని ర్వహిం చారు. ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి పరిష్క రించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమన్నారు. నగర ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని చెప్పారు. నగరంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే సూపర్ సిక్స్ పథకాలను పథకాలను అర్హులందరికీ ప్రతి ఒక్కరికీ అందిసామని తెలిపారు.

14.07_Thur-Tharanam 1-8.qxd 7/13/2024 8:19 PM Page 5



# పునరావాస గ్రామ రైతులకు వ్యవసాయం చేసుకునేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు

నిర్మల్( కడం )జులై 13(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా కడెం మండలంలోని రాంపూర్, మైసంపెట్ గ్రామాల ప్రజల పునరావాసానికి కొత్త మద్దిపడిగ గ్రామం లో వ్యవసాయం కోసం ఇవ్వబడిన భూమిని సాగు అయ్యేలా కొత్త మద్ది పడిగ గ్రామస్థులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రెవెన్యూ, వ్యవసాయ, అటవీ శాఖల అధికారులతో రాంపూర్, మైసంపేట్ గ్రామాల పునరావాసం, కల్పిస్తున్న సౌకర్యాలపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పునరావాస ప్రజలకు వ్యవసాయం చేసుకునేందుకు 262 ఎకరాలు కేటాయించడం జరిగిందని, ప్రతీ ఎకరం సాగు అయ్యే విధంగా గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీ ఈ ఓ



రవీందర్ రెడ్డి, డీ ఏ ఓ అంజిప్రసాద్, ఆర్డీవో రత్న కల్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కమలమ్మ సేవలు మరువలేనివి జిల్లా పౌర సంబంధాల అధికారి

### ఇ.విష్ణువర్ధన్ వెల్లడి




నిర్మల్ జులై 13(తరణం బ్యూరో ) జిల్లా ప్రజా పౌర సంబంధాల సమాచార శాఖలో నిర్మల్ కార్యాలయ సహాయకురాలిగా కమలమ్మ చేసిన సేవలు మరువలేనివని జిల్లా పౌరసంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్ అన్నారు. జూన్ 30, 2024న పదవీవిరమణ పొందిన సందర్భంగా కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో కమలమ్మకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువ, పూలమాల, మెమొంటో లను బహుకరించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా కమలమ్మ విధినిర్వహణలో సమాచార శాఖ ఉన్నతాధికారుల మన్ననలు పొందారని అన్నారు. పదవీవిరమణ శుభాకాంక్షలు తెలుపుతూ శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సందీప్, నరేష్, పుష్ప, జయలలిత, జిల్లా పంచాయితీ కార్యాలయ సిబ్బంది శోభారాణి, ప్రసన్న, కిరణ్, గంగారం, తదితరులు పాల్గొన్నారు. పలువురు కమలమ్మ సేవలను కొనియాడారు

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి



ఖానాపూర్ జులై 13(తరణం బ్యూరో ) చిరు ఉద్యోగులమైన అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీఎస్జీవో టీచర్స్ అసోసియేషన్ నాయకులు సంపూర్ణ తో పాటు పలువురు ఖానాపూర్ శాసనసభ్యులు వాడు మా బొజ్జును కలిసి వినతించారు 65 సంవత్సరాలకే అంగన్వాడి ఆయాలను పదవి విరమణ చేపిస్తున్న దృశ్య అంగన్వాడీలకు రెండు లక్షలు లక్ష రూపాయల చొప్పున చెల్లించాలని కోరారు గత 40 సంవత్సరాలుగా టీచర్లకు 500 ఆయాలకు 250 చొప్పున వేతనాలతో పని చేస్తూ వచ్చమని గుర్తు చేశారు అంగన్వాడి సిబ్బందికి కూడా రైతుబంధు రైతు బీమా పాటు ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఎమ్మెల్యేను కోరారు అనారోగ్య పరిస్థితుల్లో పాటు మరణించిన అంగన్వాడీ టీచర్ ఆయాలకు కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రతి నెల ఒకటో తేదీ లోపు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సమస్యల్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యే బొజ్జోపటేల్ను కోరారు ఈ కార్యక్రమంలో సంపూర్ణ లీలారాణి సుకన్య పద్మ చందు రాణి మంగమ్మ విజయనిర్మల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఆత్మహత్య చేసుకోబోతున్న యువతిని కాపాడిన నిర్మల్ పోలీసులు



నిర్మల్ జూలై13 (తరణం బ్యూరో ) వాళ్ళ కుటుంబ సమస్యలు తట్టుకోలేక నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్పేట చెరువులో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న యువతిని పోలీసులు కాపాడారు శనివారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు నిర్మల్ పట్టణ పోలీసులకు ఫోన్ ద్వారా సుమారు 27 సంవత్సరాల వయస్సు గల ఒక వివాహిత మహిళ బంగళపేట చెరువు దగ్గర ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నిస్తుందని సమాచారం ఇవ్వటం జరిగింది వెంటనే అప్రమత్తమైన పట్టణ పోలీస్ స్టేషన్ పోలీసు సిబ్బంది వెంటనే బ్లూ కోల్ట్ సిబ్బంది ని అక్కడికి పంపి ఆమెని కాపాడి పోలీస్ స్టేషన్ తీసుకుని వచ్చారు. వివరాల్లోకి వెళితే ఒక మహారాష్ట్ర బీదర్ కి చెందిన వివాహిత మహిళా ఒక సంవత్సరం క్రితం ఆ మహిళ యొక్క భర్త చనిపోయాడు, ఆమెకి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఖానాపూర్లో నివసించే వెంకటేష్ అని అతనితో ఇన్స్టాగ్రామ్ లో పరిచయమై పెళ్లి చేసుకున్నారు. ఇప్పుడు మహాలక్ష్మి వాడ లోగల డబుల్ బెడ్ రూమ్ లో ఉంటున్నారు. కుటుంబ కలహాల వల్ల ఆమె ఈరోజు ఆత్మహత్య చేసుకోవడానికి బంగలపేట చెరువుకి వెళ్ళటం జరిగింది. నిర్మల్ పట్టణ పోలీసు వాళ్ళ కుటుంబ సభ్యులని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఆ మహిళని అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల్ డి ఎస్ పి గంగా రెడ్డి నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ని బ్లూ కోర్ట్ సిబ్బంది ని అభినందించడం జరిగింది

# మందపల్లిలో వనమహోత్సవం

### ఎం పి ఓ చిక్యాల రత్నాకర్ రావు




ఖానాపూర్( పెంబి )13(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని మందపల్లి గ్రామపంచాయతీలో మన మహోత్సవం కింద మొక్కలు నాటామని మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు తెలిపారు గ్రామంలో పారిశుద్ధంతోపాటు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని గ్రామస్తులకు అవగాహన కల్పించామని మచ్చకాలం వల్ల సీజనల్ వ్యాధులతో కాకుండా జాగ్రత్తల పట్ల ప్రజలకు వివరించామని రత్నాకర్ రావు తెలిపారు

# ఉస్మానియా లో జర్నలిస్ట్ లపై దాడి అమానుషం

### -జర్నలిస్టుల పై దాడి చేసిన పోలీసులను వెంటనే విధుల నుంచి తొలగించాలి

### -డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్

హైదరాబాద్ జులై 13 (తరణం ప్రతినిధి)ఉస్మానియా యూనివర్సిటిలో జరుగుతున్న నిరుద్యోగ నిరసనలో ఓయూ పోలీసుల అత్యుత్సాహం పట్ల తెలంగాణ డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు.పోలీస్ లాఠీ దెబ్బలకు నిరసనకారులతో పాటు జర్నలిస్ట్ లపై లాఠీ ఛార్జ్ చేయడం పట్ల యూనియన్ ఆందోళన వ్యక్తం చేస్తుంది. జర్నలిస్ట్ అని చెప్పినప్పటికీ ఓయూలో పోలీసులు చేసిన చర్యలు దుర్మార్గ, కుట్రపూరిత వాతావరణం తలపిస్తుందని అన్నారు. ప్రభుత్వం వైపు నుండి ఏ కఠిన ఆదేశాలు లేకున్న గత ప్రభుత్వపు ఆనవాళు ఉన్న పోలీసు అధికారులు కావాలని తమ సిబ్బందిని లాఠీ ఛార్జికి పురామాయించినట్లు కనబడుతుందని, అటువంటి అధికారులు తమ తప్పుడు విధానాలు మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. లాఠీ దెబ్బలకు సొమ్మసిల్లి పడిపోయిన జీ న్యూస్ రిపోర్టర్ చరణ్ కి కనీసం చికిత్స చేపించకుండా రోడ్డుపై వదిలేసి వెళ్లిన పోలీస్ ల పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర యూనియన్ ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకుపోతుందని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు, గత





ప్రభుత్వపు అన్నావాళ్లు ఉండి ఇటువంటి చర్యలకు పూనుకుంటున్న అధికారులను గుర్తించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని యూనియన్ డిమాండ్ చేస్తుందని డి.జె.ఎఫ్ మీడియా స్టేట్ సెక్రటరీ విజయ్ కుమార్ అన్నారు.ఓయూ ఘటనలో గాయాలపాలైన జర్నలిస్ట్ లకు చికిత్సతోపాటు రిపోర్టర్ చరణ్ కి పరిహారం ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ డిమాండ్ చేస్తుంది. జర్నలిస్ట్ లు సైతం విధి నిర్వాహణలో గుర్తింపు కార్డులు మెడలో ధరించాలని, నిరసనలో జర్నలిస్ట్ లు జాగ్రత్తలు పాటించాలని అన్నారు .

# ఆలయ అర్చకుల బదిలీలు సబబుకాదు

### టీబీఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి

### డా || సముద్రాలలివిజయ సారథి



(తెలంగాణ) జూలై 13 (తరణం బ్యూరో)అర్చకులకు బదిలీ అనే విషయం అంతా సులువైన సహేతుకమైన విధానం కాదు. అర్చకుడిని కూడా ఉద్యోగిలా ట్రీట్ చేస్తున్నారు. ఉద్యోగికి, అర్చకుడికి ఉన్న వ్యత్యాసం ముందుగా అందరూ గుర్తించాలి. ఇలా చేసుకుంటూ పోతే కొత్త వారికి అవకాశం వస్తుంది అని కొందరి భావన అయినప్పటికీ ఇది సబబు కాదని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి ప్రభుత్వాన్ని కోరారు.అర్చకులు, దేవాలయాలు ఏర్పడ్డ తర్వాతనే ఈ దేవాదాయ శాఖ ఏర్పడింది. కానీ ఈశాఖ ద్వారా అర్చకుడు కాదని అన్నారు.కొన్ని యేండ్ల తపఃశక్తి ధారపోసి భగవంతునితో ఏర్పడ్డ బంధం విడదీయరానిది. కాబట్టి రిలీజియస్ స్టాఫ్ గా ఉన్న వీరికి ఈ బదిలీలు వర్తించవద్దని కోరారు.ముందుగా అర్చకులు అందరూ కలసి పెద్దలకు వివరించి దీనిని రద్దు చేయించే దిశగా ఒకే నిర్ణయం తీసుకోవాలి. అలా కాదు %+xూ% తీసుకుంటున్నారు కాబట్టి అర్చకులు కూడా ఉద్యోగస్తుడే అంటే అది ఒప్పుకోదగ్గ విషయం కాదు. ఒక అర్చకునికి భగవంతుడికి ఏర్పడ్డ అవినాభావ సంబంధం బాహ్య సమాజమునకు తెలియకపోవచ్చుకానీ అది చాలా బలమైనది. ఇది ఇంత వరకు ఎక్కడా జరుగలేదు. వారిని అక్కడనే కొనసాగించటం సబబు అని తెలిపారు

# మియాపూర్ జనప్రియ అపార్ట్మెంట్స్ పై నుండి దూకి యువతి ఆత్మహత్య

శేరిలింగంపల్లి, జూలై 13 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ జనప్రియ అపార్ట్మెంట్స్ పై నుండి దూకి ఓ యువతి ఆత్మహత్య కు పాల్పడింది. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ప్రాథమిక సమాచారం మేరకు జనప్రియ అపార్ట్మెంట్స్ లో నివాసం ఉండే బోరుగడ్డ శ్రుతి (35) ఎంఫార్మసీ చదువుతున్నది. కాగా ఆమెకు ఎన్ని పెళ్ళి సంబంధాలు చూసినా కుదరక పోవడంతో శృతి డిప్రెషన్ లో ఉన్నది. ఈ క్రమంలో ఉదయం 11 గంటలకు అపార్ట్మెంట్ 4 వ అంతస్తు పై నుంచి దూకింది. స్థానికులు గమనించి హుటాహుటిన చికిత్స నిమిత్తం యువతిని మియాపూర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి



తరలించారు. తీవ్ర రక్త స్రవంతో ఉన్న యువతి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. హాస్పిటల్ కి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు.

14.07_Thur-Tharanam 1-8.qxd 7/13/2024 8:19 PM Page 6



# రఘునాథ్ యాదవ్ చూపిన బాటలోనే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే తో సహా కార్పొరేటర్లు కాంగ్రెస్ లోకి



శేరిలింగంపల్లిలో, జూలై 13 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టి జాడలేని సమయంలో జెండాకు ఊపిరి పోసేలా కాంగ్రెస్ పార్టీలో చేరిన రఘునాథ్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ జెండాను మోసి, ప్రతి గడప తట్టి ప్రతి కార్యకర్తల ఉత్సాహం నింపి కదం తొక్కుతూ, పదండి ముందుకు పదండి ముందుకు అంటూ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో ఎగిరేది మన కాంగ్రెస్ జెండా అని ఎంతోమందికి దారి చూపిన నువ్వు టార్చ్ బేరర్ వి. ఎవరు నమ్మినా నమ్మకపోయినా ఇదే సత్యం. సీనియర్ జూనియర్ అని తేడా లేకుండా అందరం కలిసి మన రాహుల్ గాంధీ కోసం, రేవంత్ రెడ్డి కోసం, మన కాంగ్రెస్ పార్టీ కోసం, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల కోసం అప్పటినుంచి ఇప్పటివరకు నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి రఘునాథ్ యాదవ్. నిన్ను చూసినప్పుడల్లా, చాలా గర్వంగా అనిపిస్తుంది రఘున్న. కాంగ్రెస్ పార్టీలోకి ఎవరు వచ్చినా, ఎవరు రాకున్నా, నాలాంటి యువకులందరూ నీతోనే రఘున్న అని సాయి చాంద్, కుమార్ సాగర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో..కవిత బెయిల్ పిటిషన్‌పై కీలక పరిణామం

శేరిలింగంపల్లి, జూలై 13 (తరణం ప్రతినిధి):ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌పై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన సీబీఐ కేసులో కవితపై విచారణను రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది. కేసులో కవిత పాత్రపై సీబీఐ సప్లిమెంటరీ ఛార్జిషీట్, డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లపై విచారణ జూలై 22కి వాయిదా వేసింది. కోర్టులో జడ్జి కావేరి భవేజా ఆధ్వర్యంలో విచారణ జరిగింది. మద్యం కేసులో కవిత పాత్ర, ఈ నేపథ్యంలోనే సాక్ష్యాలతో కూడిన సప్లిమెంటరీ ఛార్జిషీట్‌ను దాఖలు చేసినట్టు సీబీఐ కోర్టుకు తెలిపింది. దానిని పరిగణనలోకి తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరింది. ఈ అంశంపై విచారణ చేపడ తామని న్యాయమూర్తి భవేజా తెలిపారు. సీబీఐ కేసులో కవితకు డిఫాల్ట్ బెయిల్‌పై వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా సీబీఐ ఛార్జిషీట్‌లో తప్పులున్నాయని కవిత తరపు లాయర్ నితేష్ రానా కోర్టుకి తెలిపారు. మరోవైపు తప్పులు లేవని సీబీఐ తరపు న్యాయవాది కోర్టకు చెప్పారు. ఛార్జిషీట్‌లో తప్పులున్నాయని కోర్టు ఆర్డర్ ఫైల్ చేయాలని జడ్జి కావేరి భవేజా అన్నారు. కోర్టు ఆర్డర్ అప్‌లోడ్ కాలేదని కవిత తరపు న్యాయవాది నితేష్ రానా పేర్కొన్నారు. దీంతో జూలై 22కి తదుపరి విచారణను రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది. కాగా, ఢిల్లీ మద్యం కేసులో కవిత మార్చి 15న ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం



ఆమె తీహార్ జైల్లో ఉంటున్నారు. ఇదివరకు ఆమె బెయిల్ పిటిషన్ వేయగా రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది.

# శేరిలింగంపల్లి కి ఇంచార్జీ గా రెడీ కేసీఆర్, కేటీఆర్ ను కోరుచున్న..మిద్దెల మల్లారెడ్డి

శేరిలింగంపల్లి, జూలై 13 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాజకీయాలు అంతు పట్టడం లేదు ఎక్కడ అధికారం ఇంటే అక్కడికి వెళ్ళుచున్నారు. ఇది చాలా బాధాకరం, ఇప్పుడే ప్రచార మాధ్యమాలలో చూడడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఎమ్మెల్యే వెంబడి పలువురు కార్పొరేటర్లు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వీడ్కోలు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీని నమ్ముకొని ఉన్న పార్టీ కార్యకర్తలకు, ఉద్యమకారులకు పాదాభి వందనాలు తెలియజేస్తున్న మీ బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని మీకు నేను ఉన్నాను, మనకు మన పార్టీ అండ ఉంది మన కేటీఆర్, కేసీఆర్ ఉన్నారు పార్టీని మళ్లీ పూర్వ వైభవం తీసుకొద్దాం కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు మనము పోరాటం చేసి ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోరాటాలు చేద్దాం ప్రతి కాలనీలో పాదయాత్రలు నిర్వహిస్తూ సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం జరిగే విధంగా, పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా మునుముందు భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా చేద్దామని మన కార్యకర్తలకు తెలియపరుస్తు కేటీఆర్, కెసిఆర్ ఆదేశిస్తే శేరిలింగంపల్లి



నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ బాధ్యతలు తీసుకోవడానికి నేను అనగా మిద్దేల మల్లారెడ్డి సిద్ధంగా ఉన్నాను అని, ప్రతి కార్యకర్త సంతోషంగా చెప్పిన రోజే నేను పార్టీని కూడా నడిపిస్తానని పత్రికల ద్వారా మన కార్యకర్తలకు తెలియ పరుస్తున్నాను.

# భూమి కోసం రక్తమొచ్చేలా కొట్టుకున్నా..సోదరులు



పఠాన్ చేరు, జూలై 13 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని ముత్తంగి గ్రామంలో దారుణ ఘటన శనివారం వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాలు..పఠాన్ చేరు పోలీసు స్టేషన్ పరిధిలో ముత్తంగి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు భూ వివాదంలో శుక్రవారం ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో అన్నదమ్ములు విచక్షణారహితంగా ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో వారిలో ఒకరైన కర్రోళ్ల మల్లేశ్ కు తీవ్ర గాయాలవగా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలు పదవికి రాజీనామా చేయాలి

### దొంగల్లా పార్టీలు మారడం కాదు..రాజీనామా చేసి గెలివాలని డిమాండ్

### బిఆర్ఏస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం

శేరిలింగంపల్లి, జూలై 13 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి బిఆర్ఏస్ లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏమ్మెల్యే ల పైన బిఆర్ఏస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ మారిన ఎమ్మెల్యే లు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. దొంగల్లా పార్టీలు మారడం కాదన్నారు. బిఆర్ఎస్ నుంచి ఎంత మంది ఎమ్మెల్యేలు పోయినా వచ్చిన నష్టమేమి లేదని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లే వారికి ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని వెల్లడించారు. ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు కూడా నియోజవర్గలోని పార్టీ నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెరుపు వేగంతో బిఆర్ ఏస్ పుంజుకుంటుందని, రానున్న అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా ఎంటో చూపిస్తామంటూ పేర్కొన్నారు. పదేళ్ల అధికారం



అనుభవించిన నేతలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గలలో బిఆర్ఏస్ నేతలు ఉద్యమకారులు గతం లో వాళ్ల తీరుతో ఎంతో ఇబ్బందులు పద్దారని ఆన్నారు. అన్ని డివిజన్ లోనూ కొత్త నాయకులను తయారు చేసుకుంటామన్నారు. యువ రక్తంతో బిఆర్ఏస్ అన్నింటిని ఎదుర్కొని నిలబడు తుందన్నారు. ప్రజా సమస్యలపై నిలదీస్తామని, ఎంతటి వరకైనా పోరాటం కొనసాగిస్తామంటూ రవీందర్ యాదవ్ వెల్లడించారు. కేసీఆర్, కేటీఆర్ ఎన్నో అవకాశాలు ఇచ్చారని గుర్తు చేశారు. కేటీఆర్ పై విమర్శలు చేస్తూ చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు.

# చిరంజీవి కాసాని చార్విక్ ఘనంగా జన్మదిన వేడుకలు.

### బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జూలై 13 (తరణం ప్రతినిధి):గండి మైసమ్మ బదురుపల్లి చౌరస్తా దగ్గర మేకల వెంకటేశం ఏసీ ఫంక్షన్ హాల్ లో కాసాని కీర్తన, కాసాని మహేష్ ల కుమారుడు చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొని చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో హాయిగా ఆడుతూ పాడుతూ జీవించాలని క్రమశిక్షణతో ఎదగాలని ఉన్నత శిఖరాలను అందుకోవాలని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆయుష్మాన్ భవ అంటూ దీవించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కాసాని స్వరూప, అమ్మమ్మ, తాతయ్యలు, బొర్ర నాగమణి, బొర్ర సత్యనారాయణ, ముదిరాజ్, బాబాయ్, పిన్ని కాసాని రాజేష్, కాసాని శ్వేత, గొంటు ముకుందం, పట్లూరి మోహన్ కృష్ణ, మధు యాదవ్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొని చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మూఢ విశ్వాసాలు, డ్రగ్స్ పట్ల యువతను అప్రమత్తం చేయాలి

### ఉద్యోగ ఉపాధి కల్పనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పూనుకోవాలి

### ఏఐఎఫ్ డివై రాష్ట్ర సమావేశంలో నిర్మాణ బాధ్యులు..పెద్దారపు రమేష్

శేరిలింగంపల్లి, జూలై 13 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో యువత శక్తి సామర్థ్యాలను నిర్వీర్య పరిచే మూఢ విశ్వాసాలు, మత్తు పదార్థాల పట్ల యువతి యువకులను అప్రమత్తం చేసి గత ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి కల్పనకై ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోరాటాలను ఉధృతం చేయాలని ఏఐఎఫ్ డివై రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.శనివారం అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐఎఫ్ డివై) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు కర్ర రాజిరెడ్డి అధ్యక్షతన స్థానిక మియాపూర్ స్టాలిన్ నగర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ..పాలకుల వినాశనకర విధానాల మూలంగా నిరుద్యోగం పెరిగిపోయి నిరుద్యోగులంతా నిరాశ నిస్పృహ లతో చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో యువత ఓట్లను కొల్లగొట్టడానికి ఉద్యోగ ఉపాధి కల్పన విరివిగా ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా పెట్టుబడిదారులకు కార్పొరేట్ వ్యక్తులకు రాయితీలు కల్పిస్తూ దేశ సంపదను కట్టబెడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మత మూఢవిశ్వాసాలు పెచ్చరిల్లే విధంగా




మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో మోడీ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇచ్చిన ఉద్యోగ ఉపాధి కల్పన హామీల అమలుకు పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఏఐఎఫ్ డివై రాష్ట్ర కార్యదర్శి వనం సుధాకర్ మాట్లాడుతూ.. సీజనల్ వైద్య సమస్యలపై అధికారులు స్పందించేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలపై పర్యటనలు జరిపి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సంఘ నిర్మాణాన్ని పటిష్ట పరిచేందుకు ధన్యవాదాలు కమిటీలను బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్రోల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు డి. మధుసూదన్, ఇస్లావత్ దశరత్ నాయక్, ఎండి సుల్తానా బేగం, దాసరి కీర్తి, బి.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్లో తన భూమిఎక్కించలని వాపోతున్న రైతు.

## అధికారులు చుట్టూ తిరుగుతున్నా కాలయాపన చేస్తున్నారని అవేదన.

కమలాపురం జులై 13(తరణం విలేఖరి) తన పూర్వీకుల నుంచి ఇప్పటివరకు భూమి మేమే సాగు చేసుకుంటున్నామని అటువంటి భూమిని మాకు తెలియకుండా ఆన్లైన్ నుంచి తొలగించారని పుత్త సుబ్బారెడ్డి తెలిపారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూనూతనముగా విడుదల చేసిన పట్టాదారు పాసుబుక్కుల్లో సర్వే నెం.153 లో య 0-70 సెం.ఎం భూమి తన పూర్వీకులు నుంచి మేమే సాగు చేసుకుంటున్నామని ఇప్పటికీ ఆ భూమి మా స్వాధీనంలోనే ఉందని ఏ లాంటి సమాచారం లేకుండా రెవెన్యూ అధికారులు మా పేరు పైన భూమిని ఆన్లైన్ నుంచి తొలగించడం శోచనీయమని ఆయన వాపోయారు. రీ సర్వే పేరుతో రైతులను అన్ని రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు ఈ విషయంపై మండల రెవిన్యూ అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన చెప్పారు. మండల రెవిన్యూ అధికారులను ఆన్ లైన్లో తన పొలం ఎక్కించకపోవడంపై ప్రశ్నించగా రీసర్వే పెట్టుకోవాలని ఉచిత సలహాలు ఇవ్వడం శోచనీయమన్నారు. రీసర్వే కొరకు సంబంధింత అధికారులను సంప్రదించగా రీ సర్వే



ఆన్లైన్ పనిచేయలేదని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తనపొలం పట్టాదారు పాసుబుక్కులో ఎక్కించేలా చూడాలని బాధితుడు కోరుతున్నాడు.

# సీఎం చంద్రబాబును కలిసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్



రాజంపేట. జూలై 13 (తరణం ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి గుర్తుపెట్టుకుంటామని వారికి తగిన గుర్తింపు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు.

# జిపిఎస్ అమలుపరుస్తూ ఇచ్చిన రాజపత్రాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

## - యుటిఎఫ్ డిమాండ్

కడప జూలై 13 (తరణం విలేకరి)ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు 2023 అక్టోబర్ 20వ తేదీ నుండి జిపిఎస్ పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తూ ప్రభుత్వం విడుదల చేసిన రాజ పత్రాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం కడప కలెక్టరేట్ ఎదుట జిపిఎస్ అమలు పరుస్తూ ఇచ్చిన రాజపత్రాలను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా మాట్లాడుతూగత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను వంచనకు గురి చేస్తూ జిపిఎస్ అనే దుర్మార్గ పూరిత పెన్షన్ విధానాన్ని చట్టం చేయడాన్ని తీవ్రంగా ఖండించామని, యుటిఎఫ్ చేసిన పోరాటాల ఫలితంగా ఎన్నికల ముందు గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేయలేదని అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు భరోసా లేని పెన్షన్ విధానాన్ని బలవంతంగా రుద్దడానికి పూనుకోవడం మంచిది కాదన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను అడుగడుగునా వేధింపులకు గురి చేయడం వల్లే తగిన మూల్యం చెల్లించుకున్నదని అయితే ప్రస్తుత ప్రభుత్వం కొలువై కొద్ది రోజులైనా ఉద్యోగ ఉపాధ్యాయులకు తీరని నష్టాన్ని కలిగించే జిపిఎస్ అమలు లాంటి నిర్ణయాలు తీసుకోవడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జిపిఎస్,సిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని లేకపోతే



భవిష్యత్తులో పోరాట కార్యక్రమాలకు సిద్ధమవుతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరిస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు బత్తుల చంద్రశేఖర్, ఏడి దేవదత్తం, మాలే బాబు, చెన్నయ్య, శివ శంకర్ రెడ్డి, అబ్దుల్ గని, ఎంవీఎస్ రాజు, మజ్జారి చెన్నకేశవులు, ప్రొద్దుటూరు బాబు, శ్రీనివాసుల రెడ్డి, జి వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ల కళాశాలలకు పంపిణీ

## ఆర్ ఐ ఓ బండి వెంకటసుబ్బయ్య



కడప జూలై 13 (తరణం విలేకరి) వైయస్సార్ కడప జిల్లాలోని అన్ని జూనియర్ కాలేజీలకు 2024 సంవత్సరంలో ఇంటర్మీడియట్ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్స్ ను సంబంధిత కళాశాలలకు పంపడం జరిగింది విద్యార్థులు నేరుగా కళాశాల ప్రిన్సిపల్ సంప్రదించి ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్లను పొందవలసిందిగా ఆర్ఐవో బండి వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలోతెలియజేశారు

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం ఏర్పాటు

రాజంపేట.జూలై.13 (తరణం ప్రతినిధి)రాజంపేటలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం చే శనివారం జౌళి బజార్ లో ఉండే శ్రీ సరస్వతీ విద్యా మందిరం లో ప్రమాణ స్వీకారం చేయించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కేంద్ర నియంత్రణ డైరెక్టర్ రామాంజులరెడ్డి. ఎకగ్రీవంగా ఎన్నుకున్న కార్యవర్గసభ్యులచే రాజంపేట కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారంలో అధ్యక్షులుగా శ్రీనివాసులు నాయుడు, కార్యదర్శిగా నందకిషోర్ గౌడ్, కోశాధికారిగా రామచంద్ర నాయుడులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ను అభిమానించే రాజంపేట పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యలమంచి శ్రీనివాసులు నాయుడు మరియు ఆయన కుమారుడు చైతన్య మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కు నూతన కమిటి కార్యదర్శి నంద కిషోర్ కి 50,000/- రూపాయలు సంస్థకు విరాళం అందించారన్నారు. వారిని సంస్థ సబ్యులు సాలువాతో, మెమొంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు తుంగ రమణారెడ్డి, షేక్ అబ్దుల్లా,



పలుకూరు వెంకటరమణ, యు పి. రాయుడు, నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికిఅన్ని కుల సంఘాలు రావాలని పిలుపు.

## .బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి, జూలై 13 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి జూలై 15న బిసి ఐక్యవేదిక రెండు తెలుగు రాష్ట్రాల చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక సంఘం పిలుపునిచ్చారు. అన్ని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ,బీసీ కులాలన్నీ ఏకమై విద్యార్థుల పక్షాన పోరాడి విద్యార్థులకు ఉద్యోగాలు అవకాశాలు, ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాలు కల్పించడమే లక్ష్యంగా పోరాటం చేయాలని అన్ని కుల సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ..ప్రభుత్వం వెంటనే చదువుకున్న ఉద్యోగులకు ఉద్యోగాలు కల్పన చేయాలి అని అన్నారు. శేరిలింగంపల్లి బీసీ వేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ..బీసీల కులగలను వెంటనే చేపట్టాలి ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలకు న్యాయం జరిగే విధంగా దామాషా పద్ధతిని రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణలో నిరుద్యోగం పెరిగిపోయింది విద్యార్థులు ఉద్యోగాలు లేక మత్తుకు బానిసలైతున్నారు అని, ప్రభుత్వం వెంటనే వారికి ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. నరసింహ ముదిరాజ్, కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు పాల్గొని జూలై 15 సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వికలాంగుల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తా

## - వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నెం చిన్న సుబ్బయ్య

రాజంపేట. జూలై 13 (తరణం ప్రతినిధి) భవిష్యత్తులో వికలాంగుల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తానని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నెం చిన్న సుబ్బయ్య తెలియజేశారు. శనివారం రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్యకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య మాట్లాడుతూ వికలాంగులకు తన వంతు సహాయ సహకారాలు సదా ఉంటాయని, వారి కోసం నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈనెల 17వ తేదీన ప్రొద్దుటూరులోని మండికి మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న సందర్భంగా విహెచ్పిఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాజంపేట ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ తమ కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ పెన్షన్ పెంపుకు తమ వంతు సహాయ సహకారాలు అందించిన చిన్న సుబ్బయ్య కు ప్రత్యేక




ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం పుల్లంపేట అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి, కోశాధికారి ఫజరూర్, వెంకట ప్రసాద్, శ్రీను, రెహమాన్, షమీ, నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

14.07_Thur-Tharanam 1-8.qxd 7/13/2024 8:19 PM Page 8



# శ్రీ కోదండ రాముని సన్నిధిలో అనకాపల్లి ఎంపీ దంపతులు

ఒంటిమిట్ట జూలై 13 తరణం విలేఖరి   రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం ను అనకాపల్లి బిజెపి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దంపతులు సతీసమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికారు. ఏకశిలపై వెలిసిన సీతారామ లక్ష్మణ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుతగా ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు బాణాసంచా పేలుస్తూ, డప్పు వాయిద్యాలు వాయిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. గజమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, రాజంపేట మునిసిపల్ మాజీ చైర్మన్ మల్లెల శ్రీవాణి, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, కాంట్రాక్టర్ నంద్యాల వెంకటేష్, మోదుగల నరసింహులు, మామిళ్ళ శ్రీహరి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ బిల్లా లక్ష్మి నరసయ్య, దున్నుతల రఘురామిరెడ్డి, రేవిళ్ల బాల మునయ్య, పామూరు సుబ్రహ్మణ్యం, మామిళ్ళ రామకృష్ణయ్య, చెర్లోపల్లి రమణారెడ్డి, మలకాటి పల్లి శ్రీనివాసులు రెడ్డి, పసుపులేటి వెంకటరమణ, వినోద్ రెడ్డి, చిన్న కొత్తపల్లి మధుసూదన్, మునగపాటి రమణ,



సయ్యద్ చాంద్ భాష, లాయర్ రామదాసు, లాయర్ ఆదినారాయణ, ఒంటిమిట్ట మండలానికి చెందిన తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

# డిజిటల్ అసిస్టెంట్లను జూనియర్ అసిస్టెంట్లుగా నియమించాలి.

## ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు వినతి.



మదనపల్లె జులై 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : నియోజకవర్గం పరిధిలో గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ సహాయక ఉద్యోగులు మదనపల్లె శాసనసభ్యులు యం.షాజహాన్ బాషాని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుకు ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఇందులో భాగంగా గ్రామ సచివాలయం డిజిటల్ సహాయకులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా సాంకేతిక అర్హత కలిగినటువంటి డిజిటల్ సహాయకులను వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లుగా నియమించాలని వినతి పత్రం సమర్పించారు.దీనిపై ఎమ్మెల్యే షాజహాన్ బాషా సానుకూలంగా స్పందిస్తూ టెక్నికల్ అసిస్టెంట్ల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తమ సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంపై మదనపల్లె, రామసముద్రం మరియు నిమ్మనపల్లె మండలం డిజిటల్ సహాయకుల ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కారంలో టెక్నికల్ అసిస్టెంట్లు క్రియాశీలకపాత్ర పోషిస్తున్నారన్నారు.

# ఏపీలో 37 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ –

## ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ నీరభ్‌కుమార్

కడప జూలై 13 (తరణం క్రైమ్ రిపోర్టర్) ఆంధ్రప్రదేశ్‌లో 37 మంది ఐపీఎస్ అధికారుల బదిలీని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తరువు జారీ చేశారు వారిలో

ప్రసాద్ – శ్రీకాకుళం ఏస్పీగా కేవీ మహేశ్వర్‌రెడ్డి – విజయనగరం ఎస్పీగా వకుల్ జిందాల్ – అనకాపల్లి జిల్లా ఎస్పీగా ఎం.దీపిక – సత్యసాయి జిల్లా ఎస్పీగా వి.రత్న – పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డి – కాకినాడ జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్ – గుంటూరు జిల్లా ఎస్పీగా ఎస్.సతీశ్‌కుమార్ – అల్లూరి జిల్లా ఎస్పీగా అమిత్ బర్దార్ – విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 2గా తుహిన్ సిన్హా – పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా అద్నాన్ నయీమ్ ఆస్మీ –తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా డి.నరసింహ కిషోర్ – అన్నమయ్య జిల్లా ఎస్పీగా వి.విద్యాసాగర్ నాయుడు – కోనసీమ జిల్లా ఎస్పీగా బి.కృష్ణారావు – కృష్ణజిల్లా ఎస్పీగా ఆర్.గంగాధర్‌రావు – ఏలూరు జిల్లా ఎస్పీగా కె.ప్రతాప్ శివకిషోర్ – పల్నాడు జిల్లా ఎస్పీగా కె.శ్రీనివాసరావు – ఏపీఎస్పీ విజయనగరం బెటాలియన్ కమాండెంట్‌గా మల్లికాగార్గ్ – ప్రకాశం జిల్లా ఎస్పీగా ఏ.ఆర్.దామోదర్ – కర్నూలు జిల్లా ఎస్పీగా జి.బిందు మాధవ్ – నెల్లూరు



జిల్లా ఎస్పీగా జి.కృష్ణకాంత్ – నంద్యాల జిల్లా ఎస్పీగా అధిరాజ్ సింగ్ రానా – కడప జిల్లా ఎస్పీగా వి.హర్షవర్ధన్ రాజు – అనంతపురం జిల్లా ఎస్పీగా కేవీ మురళీకృష్ణ – తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్.సుబ్బారాయుడు – ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగానూ సుబ్బారాయుడుకు అదనపు బాధ్యతలు – ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్‌గా(శాంతిభద్రతలు) గౌతమీ శాలి – ఇంటెలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా వి.గీతాదేవి – డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని రఘువీరారెడ్డి, సిద్ధార్థ్, సుమిత్ సునీల్, పి.జగదీశ్, ఎస్.శ్రీధర్, సత్తిబాబు, రాధిక, మేరీ ప్రశాంతి, ఆరిఫ్ హాఫీజ్‌కు ఆదేశం

# శ్రీ చైతన్య కాలేజీలో బి ఎస్ రావు వర్ధంతి వేడుకలు





కడపజూలై 13(తరణం విలేఖరి) కడప నగర కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీ ఉన్నటువంటి శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ లో శనివారం ఏజీఎం బి.వి .ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ బి. నాగరాజు ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత బిఎస్ రావు మొదటి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.నాగరాజు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని శ్రీ చైతన్య విద్యాసంస్థను స్థాపించి నేడు విద్యారంగంలో అగ్రగామిగా నిలిపారన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులు ఎంతోమంది శ్రీ చైతన్యలో విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థాయికి ఎదిగారన్నారు. వారి ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి .శివప్రసాద్ అడ్మిన్ ఆఫీసర్ వి .మల్లికార్జున స్వామి టీచింగ్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐ.సి.ఏ.ఐ, ఎం.ఎస్.ఎం.ఇ స్టార్ట్ అప్ యాత్ర

కడప జులై 13 (తరణం బ్యూరో)కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న చార్టెడ్ అకౌంటెంట్ కార్యాలయంలో ఐ.సి.ఏ.ఐ(ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా) ఎం ఎస్ ఎం ఈ స్టార్ట్ అప్ యాత్ర సందర్భంగా కడప ఐ.సి.ఏ.ఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ కుంచి అమర్, ఎస్బిఐ మేనేజర్ సమంత్ బాబు మాట్లాడుతూ ఎం.ఎస్.ఎం.ఇ యొక్క ప్రాముఖ్యత ను పలువురు కి వివరించారు. అలాగే ఎం.ఎస్.ఎం.ఇ లకి ఉపయోగపడే పలు లోన్ల సమాచారాన్ని అందరికీ వివరించారు. ఎం ఎస్ ఎం ఈ అంటే చిన్న వ్యాపారస్తులకు వ్యాపారంలో అవగాహన కల్పించడానికి స్టార్ట్అప్ (బస్సు) యాత్ర బెంగళూరు ఐ సి ఏ ఐ హెడ్ ఆఫీస్ నుంచి ప్రారంభించడం జరిగిందని, కేరళ, తమిళనాడులో పర్యటించి కడప నగరానికి రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఏ ఐ చైర్మన్ గార్ల చంద్రశేఖర్, కడప ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రెజరర్ సి ఏ కోట జనార్ధన్ రావు, కడప ఐ సి ఏ ఐ మాజీ చైర్మన్ సి ఏ కె ఖాజా హుస్సేన్, వైస్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, సెక్రెటరీ కోట సుశాంత్,




స్టూడెంట్స్ చైర్మన్ గోపాల్ రావు పలువురు చార్టెడ్ అకౌంటెంట్లు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఇచ్చిన రాజ్యాంగ అస్త్రమే ఓటుహక్కు!

## పాలకులు ఇది మరిస్తే దండన తప్పదు
## రాష్ట్రస్థాయి సదస్సులో ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్

గుంటూరు, జూలై 13( తరణం ప్రతినిధి)చరిత్ర నిద్రా సముద్రం నుంచి పెను తుపానులా లేవగల అస్త్రం రాజ్యాంగమనేది ఒకటుందనే విషయాన్ని పాలకులు, ప్రజలు మరువరాదని ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్ అన్నారు. బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన గోరంట్లలోని డి స్క్వేర్ కన్వెన్షన్ హాల్లో శనివారం 'రాజ్యాంగమే ప్రతిపక్షమా? (జడ్జిమెంట్ 2024)' అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన తొలి సెషన్ 'లోక్ సభలో సంకీర్ణం రాజ్యాంగ విజయమేనా?', మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన రెండో సెషన్ 'తెలుగు రాష్ట్రాల ఫలితాలలో కుల సమీకరణాలు – కుటుంబ రాజకీయాలు' అంశాలపై సతీష్ చందర్ ప్రధాన వక్తగా ప్రసంగించారు. ప్రజలు స్పష్టమైన, తిరుగులేని, బ్రూట్ మెజారిటీలు ఇచ్చి ఆయా పార్టీల నేతలను చట్టసభలకు పంపితే వైరిపక్షాలను చంపేస్తున్నారని ఆయనన్నారు. ప్రతిపక్ష సభ్యులను చిన్నబుచ్చుతున్నారని, ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో వారిని అడ్డంగా కొనేస్తున్నారనీ గుర్తుచేశారు. కేంద్రంలో, రాష్ట్రాల్లోనూ ఇదే తంతు సాగుతోందని చెప్పారు. సక్రమంగా పాలించమని ప్రజలు మెజారిటీ ఇస్తే రాజ్యాంగ సంస్థలను కీలుబొమ్మల్ని చేశారని, దర్యాప్తు సంస్థల్ని కుళ్ళబొడిచారని వివిధ సంఘటనల్ని ప్రస్తావించారు. న్యాయవ్యవస్థ వెన్నువిరిచారని, మీడియా సంస్థల నోళ్ళనొక్కారనీ చెప్పారు. శత్రుపక్ష నేతల్ని జైళ్ళలో వేశారని, అణగారిన వర్గాలను అధఃపాతాళానికి తొక్కేశారన్నారు. రైతులు తమ దీర్ఘకాల సమస్యలపై యేడాదికి మించి దేశ రాజధాని ఢిల్లీలో రోడ్లపై బైఠాయిస్తే వారిపై 'ఉగ్రవాద' ముద్ర వేశారన్నారు. ఆదివాసులు అడవి తమదేనని బహుళజాతి సంస్థల్ని అడ్డుకుంటే 'తీవ్రవాదులు'గా నిందలు మోపారన్నారు. విద్యార్థులు క్యాంపస్ దాటితే నిరుద్యోగ రాక్షసిని ఉసిగొల్పారని, పొరపాటున పోటీ పరీక్షకు వెళితే 'పేపర్ లీకు'లతో కుళ్ళబొడిచారని ఆయన ధ్వజమెత్తారు. పాలకులు తాము ఆడిందే ఆట, పాడిందే పాట అని భ్రమించారే కానీ, చరిత్ర నిద్రా సముద్రం నుంచి పెను తుపానుగా లేవగల అస్త్రం రాజ్యాంగం ప్రజల నిర్ణాయక శక్తిగా, సమయం వచ్చినపుడు శాసించే ఓటుహక్కుగా వుందనే విషయాన్ని మరిచారని ఆయన వ్యాఖ్యానించారు. "ఆపద వచ్చినపుడు ప్రయోగించడానికి అంబేద్కర్ ఈ దేశం వోటరు చేతిలో రాజ్యాంగ ఆయుధం పెట్టారు. కార్పొరేట్ సంస్థలకు సంచులిచ్చి, పేదల ముఖాన పింఛను కొట్టిన నడమంత్రపు నియంతలపై వోటరు ఆ ఆయుధాన్నే ప్రయోగించాడు. అదే 2024 ఎన్నికల తీర్పు" అని సతీష్ చందర్ వివరించారు.ఈ సందర్భంగా దేవరకొండ లలితా వెంకటేశ్వర్లు సంకలనం చేసిన 'భారత రాజ్యాంగం' గ్రంథాన్ని పరిచయం చేశారు. ఈ సదస్సులో సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు, బ్లూ వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి మల్లికార్జునరావు, ప్రధాన సలహాదారు డాక్టర్ శివరామకృష్ణారావు, ప్రధాన సాంకేతిక, న్యాయ సలహాదారు బోడపాటి సుధీర్ కుమార్, పత్రికా-సాంస్కృతిక కార్యదర్శి సిహెచ్ రాజేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీ దంపతులను కలిసిన ఓబినేని దంపతులు



ఒంటిమిట్ట జూలై 13 తరణం విలేఖరి   రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం ను అనకాపల్లి బిజెపి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దంపతులు సతీసమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ దంపతులు మర్యాదపూర్వకంగా ఆలయం వద్ద కలిశారు. వారికి శాలువా కప్పి పుష్పమాలవేసి, ఘనంగా సత్కరించారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.